Regd. No. H. NL. 18.

10 పేజీలు 75 పైసలు

28-10-1983 శుక్రవారం

హై-ఫ్యాషన్ సూటింగ్స్, షర్టింగ్స్ మారేజి స్పెషల్ డిజైన్సు

VIMAL

విమల్ శిల్క్ హౌస్

కాపువీధి - నెల్లూరు-1.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 43

రాజేశ్వరి స్టీల్స్

హార్డ్‌వేర్ ఇనుపవ్యాపారము

డీలర్స్ : రాశి సిమెంటు

పాతపోస్టాఫీసురోడ్-శ్రీరామహాల్ ప్రక్కన

నెల్లూరు - 524 003

ఫోన్: Off. 3732-5717

మావద్ద రాడ్‌స్టీల్స్, ఆంగ్లేరులు, రౌండ్స్, సిమెంటు హార్డ్‌వేర్లు సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

# చెన్నారెడ్డి తెగేదాకా లాగుతాడా?

ఇందిరాకాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి కొత్తగా ప్రాంతీయపార్టీ స్థాపిస్తారనే ఊహాగానాలతో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇటీవల తిరిగి పత్రికల్లో వార్తలకెక్కారు. పదవిలో

**హైదరాబాదు లేఖ**

వున్నా, లేకున్నా రాజకీయాల్లో సంచలనం కలిగించడం డాక్టర్ చెన్నారెడ్డికి అలవాటు. పంజాబ్ గవర్నర్ పదవికి రాజీనామా చేసి, వచ్చినప్పటి నుంచి చెన్నారెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తారనే వదంతులు వస్తున్నాయి. ఐతే దాదాపు తొమ్మిదినెలలు మౌనముద్ర వహించిన అనంతరం ఇటీవల తన అనుయాయులతో జిల్లావారీ సమావేశాలను నిర్వహిస్తుండడంతో కాంగ్రెస్‌ను వదిలి పెట్టడానికి ఆయన రంగం సిద్ధం చేసుకుంటున్నారని ఊహాగానాలు జోరుగా ప్రారంభమయ్యాయి. దీనికితోడుగా బొంబాయిలో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశానికి వచ్చిన ఆహ్వానాన్ని చెన్నారెడ్డి తిరస్కరించడంతో ఊహాగానాలకు మరింత బలంచేకూరింది

చెన్నారెడ్డి నిర్వహిస్తున్న సమావేశాలు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని అవసరమైతే ఆయనపై క్రమశిక్షణచర్య తీసుకుంటామని పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి బాహాటంగా హెచ్చరించారు. రాజశేఖరరెడ్డి చేసిన హెచ్చరిక అసందర్భమైనదని, పి.సి.సి.కి తాను జవాబుచెప్పవలసిన అగత్యం లేదని చెన్నారెడ్డి బదులిచ్చారు. అయితే రాజశేఖరరెడ్డి చేసిన హెచ్చరిక వల్ల కాంగ్రెస్‌పార్టీలో రాజకీయాలు మలుపుతిరిగాయని పరిశీలకులు భావిస్తున్నారు. చెన్నారెడ్డి వంటి సీనియర్ నాయకుడిని రాజశేఖరరెడ్డి హెచ్చరించడంవల్ల పార్టీలోని సీనియర్ నాయకులు కొందరు అందుకు అధిష్ఠానవర్గం అనుమతి ఉందా లేదా అని మథనపడుతున్నారు. కాని అధిష్ఠానవర్గం అనుమతితోనే తాను పత్రికాప్రకటన చేశానని రాజశేఖరరెడ్డి అంటున్నారు.

రాజశేఖరరెడ్డి చేసిన ప్రకటన తమకు తలవంపుగావుందని చెన్నారెడ్డి సన్నిహితులు ఆగ్రహావేశాలను వ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కొత్తగా ప్రాంతీయపార్టీ పెట్టే విషయంలో చెన్నారెడ్డికిగాని ఆయన అనుయాయులకుగాని ఇదమిత్థమైన ఆలోచన ఇంతవరకులేదు. అయితే ప్రజాభిప్రాయం సమీకరించడానికి వారు ప్రయత్నాన్ని ఆరంభించారని మాత్రం చెప్ప

—కొరవ 8 పేజీలో

**చెన్నారెడ్డి ప్రాంతీయపార్టీ పెట్టడం ఇందిరాగాంధీ ఆలోచనాసరళిపైనే ఆధారపడివుంటుంది!**

*

**ఆంధ్ర ప్రాంతంలో పునాదులేర్పరచుకోడానికే చెన్నారెడ్డిగారి తుఫాను పర్యటన!**

Kavali Roller Flour Mill Private Limited

PLOT NO. 30 — INDUSTRIAL ESTATE — KAVALI - 524 201

PHONES : RES. 396, OFF, 362;

MANUFACTURERS :


Super Quality of "PINAKINI" Wheat Products

MAIDA - SOJEE - ATTA - BRAN

SRI BEZWADA PAPIREDDY M. L. A.

( Chairman, Andhra Pradesh State Industrial Development Corporation )

will declare open the Flour Mill on 2nd November 1983.



Consultancy and Errection: Mr. S. K. Rama Prasad, Muhalenbau Industries, Madras-19

Architects : Kuppa Rai Associates, Madras-17

Electrical Engineers and Suppliers : Mani and Former Electricals, Madras.

Civil Works : Mr. Ramalingam, Mr. Sk, Masthan and Party, Kavali.

Consultant Engineer for Civil Works. : Mr. Raju and Mr. Koti Reddy, Kavali.

Board of Directors,
Kavali Roller Flour Mill (P) Ltd., Kavali.

## నెల్లూరు నలుచెఱగుల్లో
### విలేఖరులు

### వర్షం ముంచెత్తింది!

బంగాళాఖాతంలో ఎక్కడో అల్పపీడనం ఏర్పడింతలు; దాని ప్రభావంవల్ల జిల్లాలో తీరప్రాంతాలను నాలుగురోజులు వర్షం ముంచెత్తింది. 24 తేదీ ఉదయం సన్నజల్లులో మొదలయింది. 25, 26 తేదీల్లో మామూలుపాటి వర్షం. 27 తేదీ ఉదయం మూడుగంటలనుంచి ఏకధాటిగా కుండపోత కురిసింది; 28 తేదీ మధ్యాహ్నానికి కాస్త తెరిప ఇచ్చి, మబ్బులు తొలగిపోయాయి.

నెల్లూరులో 25 తేదీ మొత్తం 41 మి. మీ; 26 తేదీ 67 మి. మీ; 27 తేదీ 87 మి. మీ; కురిసింది, నాళా మలోకూడా మంచివర్షం.

27 తేదీ వర్షపాతం ఇది–

| | |
|---|---|
| నెల్లూరు | 87 మి.మీ. |
| కోవూరు | 36 .. |
| గూడూరు | 66 .. |
| కావలి | 33 .. |
| సూళ్ళూరుపేట | 47 .. |
| వెంకటగిరి | 31 .. |
| వాకాడు | 75 .. |
| వింజమూరు | 20 .. |

27 తేదీ వర్షంలో టౌన్‌లో చాలా ప్రాంతాలు జలమయమై పోయాయి స్టోన్‌హౌస్‌పేట. పొత్తేనుపేట అండర్-బ్రిడ్జి చిన్నతటాకాయిగా మారిపోవడంతో రాకపోకలు ఇబ్బందిఅయింది. పల్లపు ప్రాంతాలంతా నీటిమడుగు లయ్యాయి. కొన్ని ప్రాంతాలలో ఇళ్ళలోకి నీరు చొరబడింది. గ్రామాలు ... రంగనాయకులపేట, సీతాపురం నీటిలో నిండి పోయాయి; దర్గామిట్టలో పల్లపుప్రదేశాలన్నీ జలమయమయ్యాయి. హరనాథపురం, మూలాపేట, వెంకటేశ్వరపురం వగైరా ప్రాంతాలూ నీటి మడుగులయ్యాయి. సనాయుపేటలో రామచంద్రపురం, రాయప్పపాలెం, కృష్ణనగర్ ప్రాంతాలలో ఉప్పుటేరుల్లో పొర్లి ఇళ్ళలోకి నీళ్ళు వచ్చేశాయట. కాల్వ పూడిక తీయక పోవడంవల్ల వర్షానికి నీరు పొర్లిపోయాయి. ఆ కొక్కరోజాగనక వర్షం అట్లాగే దంచికురిసుంటే. టౌన్‌లో చాలా ప్రాంతాలు ఖాళీ చేయాల్సివచ్చేది; పూరిళ్ల గుడిసెలు బాగా దెబ్బతినివుండేవి.

అంతేకాదు: జిల్లాలో చాలాచెరువులు కూడా తెగిపోయుండేవి. ఏమైనా ఈవర్షం జిల్లాకు మేలేచేసింది. నాట్లు వేయవచ్చు అన్నాయి. ఈ వర్షం యింతటితోపోతే నష్టం లేదు.

### మంత్రులు

వ్యవసాయ మంత్రి శ్రీ జానారెడ్డి 6 తేదీ వస్తున్నారని అనధికార వర్తమానం. వస్తే రైతులంతా వెళ్ళి ఆయను ముట్టడించి, ఎరువుల కొరతనుగూర్చి తెలియజేస్తే బాగుంటుంది.

ఇరిగేషన్ మంత్రి శ్రీనివాసులురెడ్డి కూడా 6 తేదీ వస్తారట. కార్యక్రమం ఇంకా తెలియలేదు

### 'జమీన్‌రైతు' స్థలం– హైకోర్టుస్టే

'జమీన్‌రైతు'కు దర్గామిట్టప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన 60 సెంట్ల స్థలంలో ఏ. పి. స్టేడియం కమిటీ ఎటువంటి కట్టడమూ చేపట్టరాదనికిలేదని హైకోర్టు స్టే ఇచ్చింది.

1981లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 'జమీన్‌రైతు' వ్యవస్థాపన సందర్భంగా ఈ స్థలం ఉచితంగా ఇవ్వగా, అది ఏ. పి. స్టేడియం నిర్మాణానికి అవసరమంటూ ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రద్దుచేసింది; దానిపై 'జమీన్‌రైతు' హైకోర్టులో రిట్ దాఖలు చేసింది. న్యాయమూర్తి జస్టిస్ సీతారామరెడ్డిగారు రిట్‌ను విచారణకు తీసుకుంటూ, స్టే మంజూరుచేశారు.

ఇందులో 'జమీన్‌రైతు' పక్షంగా న్యాయవాదులు శ్రీ కె. పి. నారాయణరావు, శ్రీ ఎన్. ఆనందరెడ్డి వాదించారు.

### ఎరువులు... ఎరువులు!

రైతులు అల్లాడిపోతున్నారు ఎరువులు దొరకక. యూరియా వేయాలి, కానీ దొరకడంలేదు. బస్తాకు 140 రూ. కూడా నట.

అధికారుల నడిగితే స్టాకు విడుదల కాలేదంటున్నారు; ప్రయివేట్ డీలర్ల దగ్గర మాత్రం యూరియా దొరుకుతూవుంది. మరి వారికి ఎక్కడినుంచి వచ్చిందంటే, మద్రాసు నుంచి తెచ్చి అమ్ముతున్నామంటున్నారు. మద్రాసునుంచి మాత్రం ఎట్లా తీసుకరాగల్గారు? ఎంత రాత్రింబవళ్ళే తీసుకవస్తారు? ఇటీవల పాస్‌పుస్తకాలమీద తలా ఒక బస్తా యూరియా ఇస్తున్నామన్నారు. రైతులందరికి పాస్‌పుస్తకాలెక్కడున్నాయి? ఒకవేళవున్నా బస్తా యూరియాఏ మూలకు? తక్కువస్టాకు కొద్దిగనుక అట్లా పంపకం చేయాల్సి వచ్చిందని వ్యవసాయశాఖాధికారులంటున్నారు. ఈ రోజుకు 548 టన్నుల యూరియా స్టాకు వుందట 28 తేదీ ఒక్కరోజున్నే 188 టన్నులు పంపకంచేశామంటున్నారు. ఎవరికి పంపకంచేశారు? రైతులకుమాత్రం కాదు. నవంబరులో 6270 టన్నుల యూరియా సరఫరాకాగలదని అధికారులు అంటున్నారు. అదైనా వస్తుందో, లేక తుపాను దెబ్బతిన్న ప్రాంతాలకు తరలిస్తారో తెలియదు.

కలెక్టరు గట్టిగాపట్టితే యూరియా బయటపడ్తుంది. మొన్న 22 తేదీ గూడూరులో రవీంద్రా ఫర్టిలైజర్స్ అనే అంగడిలో దొంగతనంగా స్టాకుచేసి అమ్ముతున్న యూరియాను అధికారులు పట్టుకున్నారట. అటువంటి మెరుపుదాడులు సాగితే, బోలెడంత యూరియా చీకటిలోంచి వెలుతురులోకి వస్తుంది; ఇప్పటి కరువు తీరిపోతుంది.

ఇప్పుడు యూరియా వేయకపోతే పైరు దెబ్బతింటుంది. రైతులెంత మొత్తుకున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా వుండటంలేదు. కలెక్టరు చొరవతీసుకొని వెంటనే జిల్లాకు అవసరమైన యూరియా మంజూరుచేయించకపోతే రైతులు నష్టపోతారు.

### కిరోసిన్ కటకట!

కిరసనాయిలు కంటికి కనబడకుండా పోయింది. ఇది సహజమైన కొరతకాదు. చౌకడిపోల వగైరాల్లో లేదు; ప్రయివేటు వ్యాపారులవద్ద బోలెడంత ఉంది. కంట్రోలుధర లీటరు రు 2-11 అయితే, చీకటి బజారులో రు 3-20 కి అమ్ముతున్నారు.

అడిగేవారెవరు? అదుపుచేసే దిక్కెవరు?

### వరండాల్లో పరీక్షలు!

గూడూరు జి.వ బాలికల హైస్కూల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు వరండాల్లో జరుగుతున్నాయి. పరీక్షకు స్కూలంతా ఇస్తున్నారట; క్లాసురూములన్నీ మూసుకుపోయాయట, అందుచేత పరీక్షలు వరండాల్లో జరిపించేస్తున్నారు. కోట, వాకాడు, నాయుడుపేట, సూళ్ళూరు గూడూరు, వెంకటగిరి తాలూకాలకు చెందిన 284మంది బాలికలు పాపం వర్షానికి తడుస్తూ, ఆ వరండాలో నేలమీద కూర్చొని పరీక్షలు రాస్తున్నారు.

స్కూలు భవనం మరమ్మత్తులకు లక్షలు ఖర్చుచేస్తున్నామంటూ లెక్కలు చెప్తారు; మరి వర్షం వస్తే తడవకుండా కప్పు వేయించేందుకు గతిలేదా ఈ జి. వ. లో?

### ఆర్. కె. చారిటీస్ విరాళం

నెల్లూరులో శ్రీరం పాలిటెక్నిక్ ఏర్పర్చడానికి ఆర్. కె. చారిటీస్ మూడు లక్షల రూపాయల విరాళం ప్రకటించిందట. ప్రభుత్వ అనుమతి లభిస్తే, ఆ విరాళంతో పాలిటెక్నిక్ ఈ విద్యాసంవత్సరంలోనే ప్రారంభం కావచ్చు.

ఇన్నేళ్ళకు ఆర్. కె. చారిటీస్ సార్థకమైన సత్కార్యం ఒక్కటి చేసింది:

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1750-00 |
| ఐ.ఇ.టి. 2508 | .. | 1450-00 |
| ఐ ఆర్. 20 | .. | 1800-00 |


### జనవాణి
(3 వ పేజీ తరువాత)

(3 వ పేజీ తరువాత)

వ్యాపారుల ధోరణి మారలేదు

ఏపీ మారకుండా, నాయకులు మాత్రం మారితే, అవి ప్రభుత్వం మారినట్లు అవుతుందా?

గూడూరు –ఆర్ వి. కృష్ణారెడ్డి

'సింహపురి' సుందర భవనంలో

సింహపురి రెస్టారెంట్

పసందైన రుచులు అందించటానికి నూతన మేనేజిమెంట్ పర్యవేక్షణలో

అనుభవజ్ఞులయిన పనివారితో

హోటల్ సింహపురి రెస్టారెంట్

రైల్వే స్టేషను రోడ్డు నెల్లూరు-524 001

4-11-83 ఉ. 8-30 గంటలకు శుభప్రారంభం!

మా సంస్థ నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకొని ఐదవ సంవత్సరంలో అడుగిడుతున్న

## ఈ శుభసందర్భంలో

మాకు అన్నివిధములా సహాయసహకారాలందించి చేయూతనిచ్చి ప్రోత్సహించిన శ్రేయోభిలాషులకు, ఎగ్జిబిటర్లకు, సాటి పంపిణీదారులకు మా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, ఇకముందుకూడా మీ చేయూత కొనసాగిస్తారని ఆశిస్తున్నాము.

# శ్రీ లక్ష్మీజ్యోతి ఫిలింస్

కాపువీధి : : నెల్లూరు.

-: విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న మా చిత్రాలు :-

★

| | | |
|---|---|---|
| నెల్లూరు | సుందర్ | భార్యాభర్తల సవాల్ |
| నెల్లూరు | కనకమహల్ | అన్నదమ్ములకథ |
| ,, | రంగమహల్ | సింహపురి సింహం |
| ,, | విజయలక్ష్మి | సాగరసంగమం |
| గూడూరు | ఎస్.ఆర్.ఎ | షంషేర్ శంకర్ |
| ,, | సరస్వతి | అగ్గిరాముడు |
| కావలి | లత | వదలడు వదలడు |
| నాయుడుపేట | శ్రీ వెంకటేశ్వర | సర్దార్ పాపారాయుడు |
| వెంకటగిరి | భ్రమరాంబ | శివుడు శివుడు శివుడు |
| వెంకటగిరి | త్రిభువన | నేరం నాదికాదు ఆకలిది |
| సూళ్ళూరుపేట | కనకదుర్గ | అడవి సింహాలు |
| బుచ్చిరెడ్డిపాలెం | గిరిజా | అడవి సింహాలు |
| సింగరాయకొండ | జి.వి.ఆర్. | శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం |
| సింగరాయకొండ | కాంతి | కలియుగ రాముడు |
| ఆత్మకూరు | వెంకటేశ్వరా | టింగురంగడు |
| కనిగిరి | శ్రీనివాస | అగ్గిపిడుగు |
| కొడవలూరు | ఎగ్. ప్రసాద్ | మనుషులు మమతలు |
| పొదిలి | వెంకటేశ్వర | కోడలు కావాలి |
| పడుగుపాడు | సుందరమహలు | వేటగాడు |
| అల్లూరు | విజయమహలు | ఛాలెంజి రాముడు |
| అల్లూరు | వెంకటరమణ | నివురుగప్పిననిప్పు |
| పొదలకూరు | జమునా | ఆడపడుచు |
| పామూరు | దిల్‌కుష్ | ఖిల్లా రంగా |
| ఇందుకూరుపేట | సౌభాగ్య | నివురుగప్పిన నిప్పు |
| కలువాయి | శేష్‌మహలు | నివురుగప్పిన నిప్పు |
| ముత్తుకూరు | నవరంగ్ | పరమానందయ్య శిష్యుల కథ |
| నక్కకూరు | వాణిమహలు | డబ్బుకు లోకం దాసోహం |
| చినచెరుకూరు | శ్రీ రంగమహలు | ఒకేకుటుంబం |
| విడవలూరు | జనార్దన | ఘరానాగంగులు |
| కలువాయి | కనకమహలు | సభావ. భర్తలు |
| రాపూరు | శ్రీనివాస | పెళ్ళిసందడి |
| వింజమూరు | శ్రీనివాస | ఖిల్లారంగా |
| వాకాడు | శ్రీనివాస | మహాపురుషుడు |
| లేగుంటపాడు | లక్ష్మీథియేటర్ | విజం |
| వావిళ్ళ | విజయ | డ్రైవర్ రాముడు |
| ఆర్.వి. కండ్రిగ | జయలక్ష్మి | నా మొగుడు బ్రహ్మచారి |
| వరకవిపూడి | జయ | సభావ భర్తలు |
| ముదివర్తిపాలెం | శ్రీ లక్ష్మి | ధర్మచక్రం |
| గుడ్లూరు | సప్తగిరి శ్రీనివాస | లక్ష్మీకటాక్షం |
| కందుకూరు | కోటేశ్వరా టాకీసు | సర్కస్ రాముడు |

## -: మా రాబోవు చిత్రాలు :-

**ఇద్దరు దొంగలు** డైరెక్టర్ : కె. రాఘవేంద్రరావు
కృష్ణ, శోభన్‌బాబు, జయసుధ, రాధ

**ఇంటిగుట్టు** డైరెక్టర్ : కె. బాపయ్య
చిరంజీవి, నళిని, సుహాసిని

**బంగారు కాపురం** డైరెక్టర్ : పి.సి. రెడ్డి
కృష్ణ, జయసుధ, జయప్రద, సుజాత

**సితార** డైరెక్టర్ : వంశీ
సుమన్, భానుప్రియ

Edited, Printed & Published by N. SreeRamamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)